# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

<u>పత్రికా ప్రకటన.</u> తేదీ.<u>24.12.2025.</u>

## <u>సురక్షా కమిటీ కన్వీనర్ శ్రీ కె.నరసయ్య గారి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>

ఈ రోజు పోలీసు కమిషనర్ కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్.టి.ఆర్.జిల్లా సురక్ష కమిటీ కన్వీనర్ శ్రీ కె నరసయ్య గారు, సాయి తేజ, మెడ్ ప్లస్ మరియు నాట్కో ల ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనర్ రేట్ నందు పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు ముఖ్య అతిదిగా పాల్గొని అంధరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకు కట్ చేయడం జరిగింది. అనంతరం మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ..... ముందుగా క్రైస్తవ సోధరులు అంధరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు, పండుగల ఆదర్శాలు, సిద్ధాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా మరియు ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అనంతరం సెమి క్రిస్మన్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అధేవిధంగా సురక్ష కమిటీ కన్వీనర్ శ్రీ కె నరసయ్య గారు, సాయి తేజ కన్సల్టెన్సి, మెడ్ ప్లస్ మరియు నాట్కో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలలో సేఫ్టీ కల్చర్ తీసుకురావడమే లక్ష్యంగా చేసుకుని సురక్షా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. నగరంలో సుమారు పది వేల సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఈ సురక్షా కమిటీలు కీలకంగా వ్యవహరించారు, మానవ సేవే మాధవ సేవ అనే విధానాన్ని అవలంబిస్తూ మహిళా పోలీసు సిబ్బందికి ఉచిత మెడికల్ క్యాంప్ లను నిర్వహించారు. సురక్ష కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణ మరియు కొండలపై నివసించే కోతులు పక్షులకు ఆహారం అందించే ఉద్దేశ్యంతో మొత్తం 70 వేల విత్తనాలను డ్రోన్ల ద్వారా కొండలపైన

చల్లించడం జరిగింది. ఈ రోజు మహిళా సిబ్బందికి సురక్ష కమిటీ కన్వీనర్ శ్రీ కె నరసయ్య గారు, సాయి తేజ కన్సల్టెన్సి, మెడ్ ప్లస్ మరియు నాట్కో వారి ఆద్వర్యంలో చీరల పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి. శ్రీ కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య గారు, సురక్షా కమిటీ కన్వీనర్ కుదరవల్లి నరసయ్య గారు, సాయి తేజ కన్సల్టెన్సి, మెడ్ ప్లస్, నాట్కో ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

* * *